విధుల్లో నిర్లక్ష్యం తగదు

పాన్‌గల్: ప్రతి ఉపాధ్యాయుడు సమయ పాలన పాటిస్తూ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని దావాజిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ప్రార్థన సమయంలో సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లు, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పఠనోత్సవం, ఎఫ్ఎల్ఎన్, విద్యార్థుల సామర్థ్యాలు, మధ్యాహ్న భోజన నిర్వహణపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం బద్రూనాయక్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


దావాజిపల్లి ప్రాథమికపాఠశాలలో ప్రార్థనలో పాల్గొన్న ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్

బ్యాగులు, నోట్‌బుక్కులు వితరణ

పెబ్బేరు రూరల్: స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వంగూరు రామేశ్వర్‌రెడ్డి బుధవారం శ్రీరంగాపురం మండలంలోని నాగరాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 100 స్కూల్‌బ్యాగులు, 400 నోట్ బుక్కులు పంపిణీ చేశారు. దాతకు పాఠశాల తరఫున హెచ్ఎం ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

పనుల పరిశీలన

శ్రీరంగాపురం మండలంలోని వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో మన ఊరు–మన బడిలో భాగంగా పాఠశాలకు మంజూరైన పనులను బుధవారం మండల ప్రత్యేక అధికారి నిశిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంజూరైన పనులు 80 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్కులు పంపిణీ చేశారు. విద్యార్థులు మంచిగా చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగన్న, హెచ్ఎం వరలక్ష్మి, కార్యదర్శి జహంగీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


నాగరాలలో..

రైతులను మోసం చేసేందుకు కుట్ర

ఆత్మకూర్: దేశంలోనే రైతుల ప్రభుత్వంగా రాష్ట్రం ముందుకెళ్తోందని, 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తూ వ్యవసాయాన్ని పండుగలా మార్చుతుంటే కాంగ్రెస్ కుట్రలకు పూనుకుందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవియాదవ్ ఆధ్వర్యంలో గాంధీచౌక్‌లో దిష్టిబొమ్మ దహనం చేసి, రాస్తారోకో నిర్వహించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు మొట్టికాయలు తప్పవని, ముఖ్యమంత్రిగా కేసీఆర్ మూడోసారి ప్రమాణస్వీకారం చేస్తారని జోష్యం చెప్పారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ గాయత్రి, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ బంగారు శ్రీను, విండో అధ్యక్షుడు కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ చేసింది ఏం లేదని, అన్ని విధాలుగా రైతులను ఆదుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్ అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రంలో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఎస్ఏ రాజు, నాయకులు నరసింహులు గౌడ్, అడ్వకేట్ రాజేందర్, షానవాజ్ ఖాన్, రఫిక్, బాలరాజ్, కమలాకర్ పాల్గొన్నారు.


ఆత్మకూర్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

మైనార్టీల సంక్షేమానికి నిధులు కేటాయించాలి

అమరచింత: రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేకంగా నిధులను కేటాయించాలని సీపీఎం జిల్లా నాయకుడు వెంకటేష్ డిమాండ్ చేశారు. పట్టణంలోని జీఎస్ భవన్‌లో బుధవారం ఆవాజ్ కమిటీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణ నూతన ఆవాజ్ కమిటీని ఎన్నుకున్నారు. ఈమేరకు వెంకటేష్ మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమానికి సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలని, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు రూ.రెండు వేల కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆవాజ్ పట్టణ అధ్యక్షుడిగా ఫయాజ్, కార్యదర్శిగా షానవాజ్, కోశాధికారిగా జాంగీర్ తో పాటు 11 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నామని తెలిపారు.

క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



పాన్‌గల్: మండలంలోని కదిరెపాడు గ్రామానికి చెందిన బెక్కంనర్సింహకు మంజూరైన రూ. 25 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం బీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు చేయించిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి, మంజూరుకు కృషి చేసిన మండల ప్రజాప్రతినిధులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శివుడు, నర్సింహ నాయక్ పాల్గొన్నారు.

పాన్‌గల్ ఏపీఎంగా చైతన్య



పాన్‌గల్: మండల మహిళా సమాఖ్య ఏపీఎంగా చైతన్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సక్రూనాయక్ జిల్లా డీఆర్‌డీఓ కార్యాలయానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో రేవల్లి మండల ఏపీఎం ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాఖ్య సభ్యులు, కార్యాలయ సిబ్బంది సహకారం, మండల ప్రజాప్రతినిధుల తోడ్పాటుతో సమాఖ్యను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని శేరుపల్లి సర్పంచ్ సునీత భర్త రాజశేఖర్ యాదవ్ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మరణించారు. ఈ విషయం తెలుసుకున్న వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి బుధవారం గ్రామంలో మృతదేహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుదన్నారు. అనంతరం జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు అనుజ్ఞారెడ్డి, వనపర్తి నియోజక వర్గ కన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ గాయత్రి, సింగిల్‌విండో అధ్యక్షుడు కోదండరామిరెడ్డి, జగన్నాథంనాయుడు, పెబ్బేరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్‌రెడ్డి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు సన్మానం



పెబ్బేరు: పట్టణ కేంద్రంలోని కొత్తకోట బైపాస్ చౌరస్తా వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన గౌడ సమ్మేళన కార్యక్రమానికి వెళ్లిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తిరుగు ప్రయాణంలో ఉండగా.. పెబ్బేరు బైపాస్ వద్ద గౌడలు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు అక్కి సుశీల, రాజశేఖర్‌గౌడ్, కౌన్సిలర్ పార్వతి, మహేందర్‌గౌడ్, జ్యోతి, దామోదర్, రవీందర్‌గౌడ్, రాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఏఈఈ ఉద్యోగికి..



పాన్‌గల్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 2013 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థి అనిల్‌కుమార్ విద్యుత్ శాఖలో ఏఈఈగా ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం అనిల్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ఈయనను స్ఫూర్తిగా తీసుకొని లక్ష్యానికి అనుగుణంగా చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మద్దిలేటి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

డీఏ బకాయిలు చెల్లించాలి

వనపర్తి: కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఆర్టీసీ ఉద్యోగుల డీఏ బకాయిలను వెంటనే చెల్లించాలని ఆర్టీసీ కార్మికులు బుధవారం కలెక్టరేట్ ఏఓ భానుప్రకాష్‌కు వినతిపత్రం అందజేశారు. 2013 వేతన ఒప్పంద బకాయిలను 50శాతం బాండ్స్ చెల్లించాలని, కార్మికులపైన పని భారాన్ని తగ్గించాలని, సర్వీస్‌లో ఉండి మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాల పిల్లలు మెడికల్, అన్ ఫిట్ ఉద్యోగుల పిల్లలకు రెగ్యులర్, ప్రతిపాదన ఉద్యోగం కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో నగేష్, రవి, గోవర్దన్, బీఎస్ రెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాసులు, బాలస్వామి కృష్ణ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

పాన్‌గల్: వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో ఎక్కడ కూడా మురుగు ప్రవహించకుండా, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. గ్రామాల్లోని సెగ్రిగేషన్ షెడ్లల్లో కంపోస్టు ఎరువులను తప్పక తయారు చేయాలని, గ్రామాల్లో తడి, పొడి చెత్త వేరు, వేరుగా ట్రాక్టర్లలో వేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులు చేతులను సబ్బుతో శుభ్రం చేసుకునేందుకు వీలుగా సింక్‌లు ఏర్పాటు చేయాలని, బాలికలు, బాలురకు వేరు వేరుగా టాయిలెట్లు ఉండేలా చూడటం, ప్రతి గ్రామంలో బస్టాండ్ వద్ద డస్ట్‌బిన్‌ల ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో డ్రెయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, లక్ష్యానికి అనుగుణంగా గ్రామాల్లో హరితహారంలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధులపై అలసత్వం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఎంపీఓ రఘురాములు, ఏపీఓ కుర్మయ్య ఉన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి

యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మించొద్దు

అమరచింత: పట్టణంలోని సర్వేనంబర్ 658లో కొన్నేళ్లుగా ఉన్న గొర్రెల షెడ్డును తొలగించి యాదవ కమ్యూనిటీ హాల్ కోసం కేటాయించడం తగదని గొర్రెల కాపరుల సంఘం నాయకులు అన్నారు. ఈ మేరకు వారు తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్లకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ షెడ్డులో గొర్రెలకు వైద్యసేవలను అందించేవారని వెల్లడించారు. ప్రస్తుతం షెడ్డు శిథిలావస్థలో ఉందని, వీటిని ఆలయ కమిటీ సభ్యులు కబ్జా చేశారని, మిగిన వాటిని సైతం యాదవ కమ్యూనిటీ హాల్ కోసం కేటాయించి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించడం తగదన్నారు. శిథిలావస్థలో ఉన్న షెడ్డును నూతనంగా నిర్మించి గొర్రెలకు వైద్యసేవలు అందేట్లు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కుర్వ సిద్ధప్ప, చెన్నప్ప, శ్రీనివాస్, రాజన్న, కుర్వ గోవర్ధన్, సాయిలు, కుర్వ రఘు, గోపి పాల్గొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న గొర్రెల కాపరులు

త్రుటిలో తప్పిన ప్రమాదం

అమరచింత: పట్టణంలోని బీసీ కాలనీలో డీఎంఆర్ఎం ఆస్పత్రికి వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న గుంతలను గమనించకుండా వెళ్లిన ద్విచక్ర వాహనదారుడు అదుపు తప్పి గుంతలో పడ్డారు. వెంటనే చుట్టుపక్కల వారు ద్విచక్రవాహనంతో పాటు వ్యక్తిని కాపాడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదని కాలనీవాసులు తెలిపారు. సీసీ రహదారి నిర్మించే సమయంలో తాగునీటి పథకానికి సంబంధించిన గేట్‌వాల్ ఉన్న స్థలాన్ని వదిలి సీసీ రోడ్డు నిర్మించడంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవట్లేదని కాలనీవాసులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గేట్‌వాల్ ఉన్న ప్రాంతంలో సీసీ రహదారికి సమాంతరం చేయాలని కోరారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

కొత్తకోట: రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా సంస్థల బంద్ బుధవారం సంపూర్ణంగా కొనసాగింది. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీలను ఎస్ఎఫ్ఐ నాయకులు మూసివేయించారు. ఈ సందర్భంగా మొగిలి మాట్లాడుతూ టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను భర్తీ చేయడంతో పాటు కేజీ టు పీజీ ఉచిత విద్యను వెంటనే అమలు చేయాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్స్ బిల్లులను పెంచాలన్నారు. కార్యక్రమంలో తిరుపతినాయక్, శ్రవణ్, ఉదయ్, నితిన్, కిరణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, మన ఊరు మన బడి పనుల నిర్మాణంలో జాప్యాన్ని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన విద్యా సంస్థల బంద్ విజయవంతం అయినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కుమార్, శివ, ఈశ్వర్, మహేష్ తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాశంశెట్టికి వినతిపత్రం అందజేశారు.

వీపనగండ్ల: విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, అందుకు నిరసనగా బుధవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల తరగతులు బహిష్కరించి తమ నిరసనను తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రామకృష్ణ, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమరచింత: రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజవంతమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను మూసేయించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్, వినయ్, భాను, ప్రణయ్, విజయ్ పాల్గొన్నారు.

ఆత్మకూర్: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలంటూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాఘవ, జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్, రమేష్, వినయ్, భానుప్రణయ్, విజయ్, విద్యార్థులు ఉన్నారు.


వీపనగండ్లలో బంద్‌లో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులతో విద్యార్థులు


కొత్తకోట ప్రభుత్వ కళాశాల వద్ద..

పొట్టేలు చోరీ

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండల కేంద్రంలో పొట్టేలును మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. పోలీసుల వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బోయిని ఆంజనేయులు కొంత కాలంగా గొర్రెలను పెంచుతూ జీవనం సాగిస్తున్నాడు. రోజు లాగే మంగళవారం రాత్రి గొర్రెల మందను బయట ఉంచి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు మందలోని పొట్టేలును దొంగిలించారని బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ కేటీ మల్లేష్ తెలిపారు.

బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించాలి

పెబ్బేరు: ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న అసెంబ్లీ సీట్లలో రాజకీయ పార్టీలు బీసీలకు 50శాతం కేటాయించాలని బీసీ ఐక్యవేదిక సభ్యులు డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం పీసీసీ తలపెట్టిన బీసీ గర్జనను విజయవంతం చేయాలని బీసీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా పలువురు బీసీ ఐక్యవేదిక సభ్యులు మాట్లాడుతూ ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం యువతకు, బీసీలకు 50 శాతం సీట్లను కేటాయిస్తామని రాహుల్‌గాంధీ ప్రకటనకు అనుసంధానంగా పీసీసీ బీసీ గర్జనకు చేపట్టిందన్నారు. బీసీ ఐక్య వేదిక ప్రకటించి పీసీసీ మాజీ అధ్యక్షుడు వీహెచ్ హనుమంతరావు, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు కత్తి వెంకట్‌స్వామి ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో తిరిగి బీసీలను ఏకం చేసేందుకు నిర్ణయించామన్నారు. అనంతరం ఉమ్మడి పాలమూర్‌లో 6 సీట్లు బీసీలకు కేటాయించి బీసీ గర్జనను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక సభ్యులు మాజీ కౌన్సిలర్ సతీ ష్‌యాదవ్, పీసీసీ డెలిగేట్ శంకర్‌ప్రసాద్, పీసీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, మహిళా మాజీ అధ్యక్షురాలు ధనలక్ష్మి, చంద్రమౌళి, చాంద్‌పాషా, సురేందర్‌గౌడ్, వెంకటేష్‌సాగర్, సర్వేష్, మన్యం, నరసింహనాయుడు, రామన్‌గౌడ్, పతపల్లి చంద్రశేఖర్, శివకుమార్, శ్రీను పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీసీ ఐక్యవేదిక సభ్యులు

ఉచిత విద్యుత్ ఘనత కాంగ్రెస్‌దే..

అమరచింత: ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్‌ను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని, దీన్ని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్‌పై కుటిల ఆరోపణలు చేస్తుందని టీపీసీసీ అధికార ప్రతినిధి నాగరాజ్‌గౌడ్ అన్నారు. టీపీసీసీ ఇచ్చిన పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఎదుట కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపి, సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈసందర్భంగా నాగరాజ్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్‌ను రైతులకు అందిస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను మూడు గంటలు ఇచ్చినా చాలు అన్న టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు వక్రీకరించారని మండిపడ్డారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు అరుణ్‌కుమార్, ఆత్మకూర్ మండల మాజీ అధ్యక్షుడు రహ్మతుల్లా, ఆత్మకూర్ మాజీ సర్పంచ్ మొగిలి గంగాధర్‌గౌడ్, తౌఫిక్, హన్మంత్‌నాయక్, పోసిరిగారి విష్ణు, శ్యాం, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


అమరచింతలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న టీపీసీసీ అధికార ప్రతినిధి నాగరాజ్‌గౌడ్

పాన్‌గల్: మండలంలోని మాందాపూర్ సబ్‌స్టేషన్ ఎదుట కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేసి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, కృష్ణ, నర్సింహారెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, సంజీవ, సుధాకర్‌యాదవ్, మాజీ సర్పంచ్‌లు బాలస్వామి, చంద్రయ్య, రోహిత్‌సాగర్, రంజిత్, ఈర్షద్ పాల్గొన్నారు.

పెబ్బేరు: పట్టణ కేంద్రం సమీపంలోని సబ్‌స్టేషన్ ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్‌రెడ్డి, సురేందర్‌గౌడ్, నరేందర్, మన్యం, జగదీశ్వర్‌రెడ్డి, వెంకటరత్నం నాయుడు, యుగేందర్‌గౌడ్, చంద్రశేఖర్, హేమంత్‌రెడ్డి, జిల్లెల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సబ్‌స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాములుయాదవ్, ఎంపీటీసీ ఎల్లస్వామి, నాయకులు చందు, పురుషోత్తం, గంగాధర్, రాముడు, తోట రవి పాల్గొన్నారు.

మదనాపురం: మండల కేంద్రం సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట కాంగ్రెస్ నాయకులు సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గక్జెల నాగన్న, జగదీష్, కృష్ణవర్ధన్‌రెడ్డి, రామకృష్ణ, మహేష్, వడ్డె బాలస్వామి, కోటేశ్వర్, శ్రీనివాసులు యాదవ్, రాములు, బాలకిష్టన్న, చెట్ల సాయిలు, అరుణ్, అశోక్ పాల్గొన్నారు.

ఆత్మకూర్: పట్టణంలోని సబ్‌స్టేషన్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కేశం నాగరాజుగౌడ్, గంగాధర్‌గౌడ్, అయ్యూబ్‌ఖాన్, రహ్మతుల్లా, పరమేష్, నల్గొండ శ్రీను, వినయ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.


ఖిల్లాఘనపురంలో..

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట కాంగ్రెస్ నాయకులు ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, జిల్లా దివ్యాంగు సంఘం అధ్యక్షుడు రమేష్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు జయకర్, డాక్టర్ నరేందర్‌గౌడు, ప్రభాకర్‌రెడ్డి, క్యామ బాల్‌రాజు, అజీమ్, అనిల్, గౌస్, బాలయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.


మదనాపురంలో..


మాందాపూర్‌లో..


ఆత్మకూర్‌లో..

రూ.2.50లక్షల ఎల్‌ఓసీ అందజేత

ఆత్మకూర్: బాలకిష్టాపూర్‌కు చెందిన అమ్రియానాయక్ కుమారుడు జనియనాయక్ కిడ్నీ సంబంధిత వ్యాధితో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యానికి రూ.లక్షల్లో ఖర్చు అవుతుండడంతో విషయం తెలుసుకున్న వర్కటం జగన్నాథ్‌రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావ్‌తో మాట్లాడి రూ.2.50లక్షల ఎల్‌ఓసీని మంజూరు చేయించి బుధవారం బాధిత కుటుంబానికి అందించారు.



హైదరాబాద్‌కు తరలిన మున్సిపల్ కార్మికులు

అమరచింత: మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చలో సీడీఎంఏ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి బుధవారం అమరచింత నుంచి మున్సిపల్ కార్మికులు తరలివెళ్లారు. ఈసందర్భంగా మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సి పల్ సిబ్బందికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయ్యిందన్నారు. నెలకు రూ.19వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ పరికరాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో హరికృష్ణ, ప్రేమ్ కుమార్, జిలాని, తిప్పన్న, నాగరాజ్ పాల్గొన్నారు.

వనపర్తి టౌన్: మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు విధులు బహిష్కరించారు. ఈ మేరకు పట్టణం నుంచి ప్రత్యేక వాహనంలో హైదరాబాద్‌లో సీఐటీయూ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరారు.